## 153వ అధ్యాయం

## ١٥٣ - بَابُ جَوَازِ الْبُكَاءِ عَلَى الْمَيِّتِ بِغَيْرِ نَدْبٍ وَلاَ نِيَاحَةٍ

## ఏడ్పులు, పెడబొబ్బలు లేకుండా మృతుని గురించి విలపించటం ధర్మసమ్మతమే

أَمَّا النِّيَاحَةُ فَحَرَامٌ وَسَيَأْتِي فِيهَا بَابٌ فِي كِتَابِ النَّهْيِ؛ إِنْ شَاءَ الله تعالى. وَأَمَّا الْبُكَاءُ فَجَاءَتْ أَحَادِيثُ كَثِيرَةٌ بِالنَّهْيِ عَنْهُ، وَأَنَّ الْمَيِّتَ يُعَذَّبُ بِبُكَاءِ أَهْلِهِ، وَهِيَ مُتَأَوَّلَةٌ وَمَحْمُولَةٌ عَلَى مَنْ أَوْصَى بِهِ، وَالنَّهْيُ إِنَّما هُوَ عَنِ الْبُكَاءِ الَّذِي فِيهِ نَدْبٌ، أَوْ نِيَاحَةٌ، وَالدَّلِيلُ عَلَى جَوَازِ الْبُكَاءِ بِغَيْرِ نَدْبٍ وَلا نِيَاحَةٍ أَحَادِيثُ كَثِيرَةٌ، مِنْهَا:

మనిషి మరణించినప్పుడు అతని గురించి పెడబొబ్బలు పెట్టటం నిషిద్ధం. దానిపై (ప్రత్యేకంగా) 'కితాబున్నహీ'లో ఇన్షాఅల్లాహ్ ఒక అధ్యాయం రాబోతోంది. మనిషి మరణం పట్ల రోదించటాన్ని వారించే హదీసులు కూడా అనేకం ఉన్నాయి. "మృతునికి అతని కుటుంబ సభ్యులు ఏడ్వటం వల్ల సమాధిలో యాతన కలుగుతుంది" అన్న హదీసు భావం ఏమిటంటే, మృతుడు చనిపోయేముందు తన మృతిపట్ల ఏడ్పులు, పెడబొబ్బలు పెట్టమని చెప్పిపోతే అప్పుడు అతను సమాధిలో యాతనకు గురవుతాడు. రోదిస్తూ, పెడబొబ్బలు పెడ్తూ ఏడ్వకూడదు. రోదించకుండా, పెడబొబ్బలు పెట్టకుండా విలపించటం ధర్మసమ్మతమేనన్న విషయాన్ని ఎన్నో హదీసులు ధృవీకరిస్తున్నాయి.

٩٢٥ - عَنِ ابنِ عُمَرَ رضي الله عنهما أَنَّ رَسُولَ اللهِ ﷺ عَادَ سَعْدَ بنَ عُبَادَةَ، وَمَعَهُ عَبْدُ الرَّحْمٰنِ بْنُ عَوْفٍ، وسَعْدُ بْنُ أَبِي وَقَّاصٍ، وعَبْدُ اللهِ بْنُ مَسْعُودٍ رضي الله عنهم، فَبَكَى رسولُ اللهِ ﷺ، فلمَّا رَأَى القَوْمُ بُكَاءَ

925. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: సాద్ బిన్ ఉబాదా (రజి) రోగగ్రస్తులయితే దైవప్రవక్త (సల్లం) ఆయన్ని పరామర్శించటానికి వెళ్ళారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) వెంట అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, సాద్ బిన్ అబూ వఖ్ఖాస్, అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజిలు) కూడా ఉన్నారు. అక్కడికి చేరుకున్న తర్వాత దైవప్రవక్త (సల్లం) (సాద్ అనారోగ్య పరిస్థితి చూసి అప్రయత్నంగానే) కంట తడిపెట్టారు. ఆయన్ని చూసి మిగతా

رســـولِ اللهِ ﷺ ، بكَـوْا؛ فقــال: «ألا تَسْمَعُونَ؟ إنَّ الله لا يُعَذِّبُ بِدمعِ العَيْنِ، وَلا بِحُزْنِ القَلْبِ، وَلكِنْ يُعَذِّبُ بِهذَا أَوْ يَرْحَمُ» وَأَشَارَ إلى لِسَانِهِ. متفقٌ عليه.

వారందరూ కూడా దుఃఖించటం మొదలుపెట్టారు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు : "చూడండి! కన్నీళ్ళ వల్లగాని, హృదయావేదన వల్లగాని దేవుడు మనిషిని శిక్షించడు. అయితే దీనివల్ల (దైవప్రవక్త తన నాలుక వైపు చూపిస్తూ అన్నారు) (మనిషి పెడబొబ్బలు పెడితే మాత్రం) దేవుడు తప్పకుండా శిక్షిస్తాడు.

*(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జనాయెజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

తీవ్రమైన దుఃఖం మూలంగా బాధపడటం, ఆ బాధను కన్నీళ్ల ద్వారా వ్యక్తం చేయటం మానవ సహజమైన విషయం. మనిషి దాన్ని ఎంత ఆపుకోవాలన్నా ఆపుకోలేడు. కాని ఆ బాధను వ్యక్తీకరించటంలో హద్దుమీరి ప్రవర్తించటం, ఏడ్చి పెడబొబ్బలు పెట్టటం మాత్రం ధర్మసమ్మతం కాదు.

٩٢٦ ـ وعــن أُسَــامَــةَ بــنِ زَيْــدٍ رضي الله عنهما أنَّ رسولَ اللهِ ﷺ رُفِعَ إليْهِ ابْنُ ابْنَتِهِ وَهُوَ في المَوْتِ، فَفَاضَتْ عَيْنَا رسـولِ اللهِ ﷺ، فقـال لـه سعـدٌ: مَـا هٰـذا يا رسولَ اللهِ؟! قال: «هٰذِهِ رحمةٌ جَعَلَهَا اللهُ تَعَالى في قُلوبِ عِبَادِهِ، وَإنما يَرْحَمُ اللهُ مِنْ عِبَادِهِ الرُّحَمَاءَ» متفقٌ عليهْ.

926. హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) కథనం : దైవప్రవక్త కూతురి కొడుకు చావుబతుకుల్లో ఉన్నప్పుడు, అతణ్ణి దైవ ప్రవక్త దగ్గరకు తీసుకురావటం జరిగింది. (ఆ పసివాడు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు). అతని పరిస్థితి చూసి దైవప్రవక్త (సల్లం) కంట తడి పెట్టారు. అప్పుడు సాద్ బిన్ ఉబాదా (రజి), "ఇదేమిటి దైవప్రవక్తా! (మీరు దుఃఖిస్తున్నారు)?" అని అడిగారు. దానికి దైవప్రవక్త (సల్లం) "ఇది దేవుడు తన దాసుల గుండెల్లో ఉంచిన కారుణ్యం. తోటివారిని కరుణించే దాసుల్నే దేవుడు కరుణిస్తాడు" అని అన్నారు.

*(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లింలలోని జనాయెజ్ ప్రకరణం)*

927. హజ్రత్ అనస్ (రజి) కథనం : ఒకరోజు దైవప్రవక్త (సల్లం) తన కొడుకు ఇబ్రాహీం దగ్గరికి వెళ్ళారు. అప్పుడతను కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. కొడుకు పరిస్థితి చూసి దైవప్రవక్త (సల్లం) కంట తడిపెట్టారు. అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (ఆశ్చర్యపోయి చూస్తూ) "దైవ ప్రవక్తా! మీరు కూడా దుఃఖిస్తున్నారా?" అని అడిగారు. దైవప్రవక్త (సల్లం), "ఇబ్నె ఔఫ్! ఇది వాత్సల్యం" అంటూ మళ్ళీ విలపించసాగారు. ఆ తర్వాత, ఆయన తన అనుచరులతో, "నిశ్చయంగా కళ్ళు కన్నీరు కారుస్తాయి. హృదయం ఆవేదనకు గురవుతుంది. అయితే మా నోటి నుండి మా ప్రభువుకు ప్రీతికరమైన పలుకులే వెలువడుతాయి. ఇబ్రాహీమా! నీ యెడబాటు వల్ల మేము తీవ్రమైన దుఃఖానికి గురయ్యాయమురా!" అని అన్నారు.

(బుఖారీ. ఈ హదీసులోని కొంతభాగాన్ని ముస్లిం కూడా వెలికితీశారు. ఈ అధ్యాయానికి సంబంధించిన ప్రామాణికమైన సుప్రసిద్ధ హదీసులు ఇంకా ఎన్నో ఉన్నాయి).

٩٢٧ ـ وعن أنسٍ رضيَ اللهُ عنه أنَّ رسُولَ اللهِ ﷺ دَخَلَ على ابْنِهِ إبْراهِيمَ رضي الله عنه وَهُوَ يَجُودُ بِنَفْسِه فَجَعَلَتْ عَيْنا رسولِ اللهِ ﷺ تَذْرِفَانِ. فقال له عبدُ الرَّحمٰنِ بنُ عوفٍ: وأنتَ يا رسولَ اللهِ؟! فقال: «يا ابْنَ عَوْفٍ! إنَّها رَحْمَةٌ» ثُمَّ أَتْبَعَها بأُخرَى، فقال: «إنَّ العَيْنَ تَدْمَعُ وَالقَلْبَ يَحْزَنُ، وَلَا نَقولُ إلَّا ما يُرْضِي رَبَّنا، وَإنَّا بِفِرَاقِكَ يَا إبْرَاهِيمُ! لَمَحْزُونُونَ». رواه البخاري، وروى مسلم بعضه. والأحاديث في الباب كثيرة في الصحيح مشهورة. والله أعلم.

*(సహీహ్ బుఖారీలోని జనాయెజ్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ఘనతా విశిష్టతల ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

దైవప్రవక్త (సల్లం)కు హజ్రత్ మారియా ఖిబ్తియా (రజి.అన్హా) ద్వారా ఇబ్రాహీమ్ అనే పిల్లవాడు కలిగాడు. అబూ యూసుఫ్ అనే ఒక కమ్మరి భార్య ఆ పిల్లవాడికి పాలు పట్టేది. అయితే పుట్టిన కొన్నాళ్ళకే హి.శ. 10వ సంవత్సరంలో ఆ పిల్లవాడు అసువులు బాసాడు. దైవప్రవక్త (సల్లం) గారి మగ సంతానమంతా బాల్యంలోనే చనిపోయారన్న విషయం గమనార్హం.